பண்டைத் தமிழகத்தின் முடிமன்னர்கள், வெறும் அரசியல் அதிகாரிகள் மட்டுமல்ல; கலைக்குக் கண்ணுகக் காரியம் செய்த கலைஞர்கள்; கவிகளின் மூலம் நாட்டினைச் சீர்திருத்திய கவிஞர்கள்; நல்லாட்சியின் மூலம் மக்கள் அன்பைப் பெற்ற நல்லாட்சியாளர்கள்; புலவர்களை ஆதரித்த புரவலர்கள்; சுருங்கக் கூறின் அவர்கள் தமிழ் மொழிக்காகவும் நாட்டிற்காகவும் செயற்கருஞ் செயல்களைப் புரிந்து, மக்கள் உள்ளத்தைக் கவர்ந்த கள்வர்கள். இவ்வளவு நுண்ணிய விடயங்களையும்கூட நம்மால் காணமுடிகின்றது, புறம் பேசும் புறநானூற்றிலே.

பண்டைத் தமிழகத்திலே, புகழோடு வாழ்ந்த வள்ளல்களைக் காணுகின்றோம். அவர்களிலே பாரி என்பவன் குறிப்பிடத்தக்கவன். முல்லைக்குத் தன் தேர் தந்த முடி மன்னனவன். பாணரைப் பரிசிலோடு புன் சிரிப்புச் சிரிக்கவைக்கும் புரவலனவன். புலவர் பெருமக்களைப் புகழ்ந்து, அவர் கவிதையில் மூழ்கி, இன்பத்திளைத்துப் புரந்தருளுகின்றவனவன். அவனைக் கபிலர், ஔவையார் போன்றோர் பாடியிருக்கின்றனர். பாரியைக்

கபிலர் குறிப்பிடுகையில் "செந்தமிழ்ப் புலவர் எல்லாம் பாரி ஒருவனையே மாறி மாறிப் புகழ்வதேன், இவ்வுலகைக் காப்பவன் அவன்தானே? மழையும் உலகத்தைக் காக்கவில்லையோ?" என்று பாரியை இகழ்வதைப்போன்று புகழ்கின்றார். அப்பாட்டின் நயம்தான் என்னே!

"பாரி பாரி என்று, பல ஏத்தி
ஒருவர்ப் புகழ்வர் செந்நாப்புலவர்;
பாரி ஒருவனும் அல்லன்
மாரியும் உண்டு ஈண்டு உலகு புரப்பதுவே."

ஆகவே, வள்ளன்மையில் உலகில் தலை சிறந்த நாடாகத் தமிழகம் திகழ்ந்ததைப் புறநானூறு செப்புகின்றது.

கொடையும், வீரமும் தமிழரின் தலையாய பண்பு என்பதைப் புறநானூறு பலபடப் பகர்கின்றது. மன்னர்களின் வீரத்தையும், மக்களின் வீரத்தையும், அதனைப் புலவர் மிகைப்படுத்தாது கூறிய காலையுங்கூட நம் மெய்ம்மயிர் சிலிர்க்கின்றதன்றோ. பண்டை நாளில் வீரத்தாய்மார்கள், நாட்டிற்காகத் தம் குடும்பத்தையே அழிக்கவும் காத்திருந்தனர் என்பனவற்றையெல்லாம் நாம் காணுகின்றோம். நெடுஞ்செழியனைச் சேரனும், சோழனும் எதிர்க்கும் காலையில் புலவர்கள் செழியனுக்கும், அவன் படைக்கும் உற்சாகமூட்டி ஊக்குவித்ததைப் புறநானூற்றிலே தவிர வேறு எந்நூலில் நம்மால் காண இயலும்?

மன்னன் என்பதற்காக, மக்களின் குறைகளை எடுத்துரைக்கத் தயங்கவில்லை புலவர்கள். மேலும் அதைக் கடமையென ஏற்று, மன்னன் முன் சென்று மக்கள் குறையை மன்னனிடம் உணர்த்தி, அறிவுரை சொல்லிப் புகழ்பெற்றனர். அவர்களில் பலர் மன்னனுக்கு உயிர்த்தோழராகவும் விளங்கியுள்ளனர்.—இடத்தினல் (தூரத்தினல்) இருவரும் வேறுபட்டிருந்தாலும் கோப்பெருஞ் சோழன், பிசிராந்தையார் ஆகியவரின் உள்ளத்தின் நட்பு ஈண்டுக் குறிப்பிடத்தக்கது. மேலும் மன்னர்கள், மொழியின்மீது பெருவிருப்புக் கொண்டிருந்தனர் என்பதைப் பல பாடல்கள் புகல்கின்றன. உதாரணமாக, மோசிகீரனர் என்னும் புலவர் இரும்பொறையின் முரசு கட்டிலில் அறியாது படுத்த காலை, அவன் அதைக் கண்ணுற்றும்—செய்யவேண்டிய செயலை—தண்டனையை விதிக்காமல், தமிழ் மீது—தமிழ்ப் புலவர்—மீது கொண்டிருந்த விருப்பினுல் கவரி வீசியதாக அறிகிறோம்.

தவிர, புறநானூற்றிலிருந்து, அக்காலையில் வாழ்ந்த புலவர்களைப்பற்றி அறிகின்றோம் நாம். அநேக பாவலர்கள், காவலர்கட்குக் கடமையுணர்த்திக் காலம் கடத்தினர். வருணனைப் புலவர்களாக மாங்குடி மருதனர் போன்றவர்களையும், வாழ்த்துப்பாப் பாடும், பாரதம் பாடிய பெருந்தேவனர் போன்றவர்களையும், ஔவையார், கபிலர், கோவூர் கிழார் போன்றவர்களையும், நாம் தெரிந்துகொள்கின்றோம்.

இவைமட்டுமே என்று எண்ணுதீர்கள் தோழர்களே! காவலர்மட்டுமன்றி, பாவலர் ஆண், பெண், என்ற பால் வேற்றுமை அற்றுப் பாடியுள்ளமையையும் புறநானூற்றிலே காணலாம்; இன்று நம்மால் கல்வியிற் கடைப்பட்டோர் என்று கருதப்படும் குற மகளிர் அன்று மலைநாட்டையாண்ட 'ஏறைக்கோண்' என்பவனை ஒரு குறமகளும், கரிகால் சோழனை 'வெண்ணி' என்னும் ஊரில் பிறந்த குயத்தியும், எயினக் குலத்திற் பிறந்த ஓர் இளமங்கை வஞ்சிமா நகரத்தின் வளம்பற்றியும் பாடியுள்ளார். இவை யாவற்றையும் நாம் இன்று புறநானூற்றில் காணலாம்.

இறுதியாக, அதில் காணப்படும், சில சொல் வழக்கு, காலவரையறை முதலியவற்றைக் கூறி என் உரையை முடிக்கின்றேன். பொதுவாக மன்னர்களைப் புலவர்கள் வாழ்த்துவதாகவே, வள்ளல்களைப் பாவலர்கள் பாடுவதாகவே, அரசியலை அறிஞர்கள் அனுசரிப்பதாகவே, ஆட்சியை ஆன்றவிந்தடங்கிய சான்றோர் ஆதரிப்பதாகவே பாடல்கள் புறநானூற்றிலே இருக்கும் நிறைய.

மன்னர்களை வாழ்த்தும்போது "காவிரி எக்கர் மணலினும் நீடு வாழ்க" என்றும், அவர்களின் பாதத்தை வணங்கிப் புகழும் போது "நின் பீடு கெழு நோன்தாளே" என்றும் இன்ன பிற வழக்குகளும் அக் காலையில் நன்கு வழக்கிலிருந்தன என்று நம்மால் ஊகிக்க முடிகின்றது.

எனவே அத்தகைய நூலைப் பயின்று பண்டைப் புகழறிந்து புது தமிழகத்திற்கு நல்லதோர் வழிகாண விழைவோமாக என்று கூறி என் சிறிய உரையை முடித்துக்கொள்ளுகின்றேன்.

கைதட்டல் வானை முட்டியது. சப்தம் அடங்கி நிசப்தம் நிலவப் பல நிமிடங்கள் ஆயின. இறுதியில் முடிவு சந்திரனுக்குச் சாதகம்தான் என்று சொல்லவும் வேண்டுமோ?

CONGRATULATIONS ONCE AGAIN!



Mr. V. Mahalingam, IV B.A., Gr. IV B., our College Orator won the following prizes this academic year. *First Prize* in the contest conducted by the Madras State Co-operative Union in connection with All India Co-operative Week Celebrations on 6—11—'55. He also won along with Mr. V. Loganathan, III B.A. (Econ.) the *Pachaiyappa's College Principal's Rolling Cup* in the Inter Collegiate debate held on 12—11—'55. In both the contests the students of all the City Colleges participated.

ఆముక్తమాల్యద-కర్తృత్వము

by

B. Balapullanna, III B.A. IV B.

ఔను! ప్రపంచము బహువిశాల మయినది. కాబట్టి, విభిన్నాభిప్రాయములు తప్పక యుండగలవు. "లోకో భిన్నరుచిః" అన్నాడు పండితుడు. "ప్రపంచం పలు తెఱగులు" అన్నాడు పామరుడు. పండిత పామరు లంగీకరించిన, యీ జగత్ సత్యమును కాదనువా రెవరు? కాదని త్రోసిపుచ్చువా రెవరు? అట్లని ఒక మహామరుషునకు ద్రోహము చేయ దగునా? అతడు మాత్రము సామాన్యుడా?

అముక్తమాల్యద! అది ఒక మహాగ్రంథము. అమూల్య ప్రబంధము. అది మనకు లభించినది. దాని కర్తృత్వ మెవరి దయిన నేమి? మనకు కావలసినది ఫలము. అది యే చెట్టున మొలచినది యెవనికి కావలె? మన తోటలోని చెట్టుననే ఫలించెనని తోటమాలి చెప్పుచున్నాడు. అట్లే ఆగ్రంథమునందలి అవతారికాది పద్యములే రాయలవారి కర్తృత్వమును వేనోళ్ల నుద్ఘాటించుచున్నవి.

అవి పెద్దన మనుచరిత్ర యందలి పద్యము లని కొందరు వాదింతురు. అల్లసానివంటి మహాకవివరేణ్యునకు తన యొక్క గ్రంథము నందలి పద్యముల నట్లే మరియొక గ్రంథమునను బంకించుకొను దుర్దశయేమి పట్టినది? ఒక్క విషయము నేకవిధముల వ్రాయజాలిన కవితాపితామహు డట్టి పనికిమాలినపని యెన్నటికిని చేసి యుండడు. ఎన్ని విషయములనో పలు తెరంగుల చెప్పియున్న గండపెండేర బిరుదాంకితుడు తన ప్రభువంశ వర్ణనాది ప్రముఖ విషయముల యెడ నట్టి ఉదాసీనము ప్రదర్శించుననుట కలలోని వార్త. అయిన అ పద్యములు దీనియం దుండుటకు కారణము? కృష్ణదేవరాయలకు పెద్దనగారి యెడ నున్న గౌరవాతిశయ చిహ్నముగ వాని నాతడు స్వీకరించి యుండకూడదా? అల్లసాని మనుచరిత్రము చదివినపుడెల్ల రాయలు జ్ఞప్తికి వచ్చునుగదా! అట్లే రాయల గ్రంథము పఠించునపుడెల్ల అల్లసాని స్ఫురణకు వచ్చునట్లు వాని నట్లె గైకొని యుండరాదా? లేదు. రాయ లాత్మస్తుతిగావించుకొనుటకు సమ్మతము లేక తన యాస్థానకవి పద్యముల నా గ్రంథమున జేర్చియుండవచ్చును. ఈ సామ్యము కాక మరొక సామ్యమును కూడ నా రెంటియందు చెప్పవచ్చును. అముక్తమాల్యద గ్రంథమునందు ముక్కు తిమ్మనార్యునిచే రచింపబడిన కొన్ని పద్యములు కూడ గలవు. కొన్ని పద్యము లున్నంతమాత్రమున నా గ్రంథము ముక్కు తిమ్మనార్యునిచే రచింపబడినదని చెప్పుట గ్రుడ్డితనము. అదేవిధముగా మనుచరిత్రములోని కొన్ని పద్యములు ఆముక్తమాల్యదయందలి గ్రంథావతారికలోను, దశావతార వర్ణనమునందును గల వను నిదర్శనముతో పెద్దన్న కృతి యని చెప్పు టెంతయు సమంజసముగా నుండదు.

పెద్దనార్యుడు మనుచరిత్రను సులభశైలిని వ్రాసి యుండుటచే కఠినశైలిని నీ ఆముక్తమాల్యద వ్రాసె నని యొక వివాదము కలదు. అవి శైలియందే భేదించుట లేదు. శిల్పము, భావము, రసము, అలంకృతి, ధ్వని, శ్రావ్యత, యిత్యాది యనేక విషయములయందు భేదించుచున్నవి. కావున నివి రెండును పెద్దన రచనలే యని విశ్వసించుటకు వలనుపడదు.

ఎండక న్నెరుగని రాజు లేడ? కావ్యరచనయేడ? అని కొందరు గ్రుడ్డిగా వాదించిరి. "రవి గాననిచో కవి గాంచునే కదా?' అన్న జగ మెఱిగినసత్యమును వా రెఱిగినట్లు లేదు. ఈ వాదమును బట్టి కృష్ణదేవరాయలే ఆముక్తమాల్యదను రచించె నని కన్నులకు కట్టినట్లు తేటతెల్లము గావించుచున్నది.

అలెగ్జాండరు చక్రవర్తియె కదా? అతడు సారస్వతగోష్ఠు లెన్ని సలుపలేదు? సీజరుకూడ చక్రవర్తియేకదా? అతడు "కామెంటరీల" ను గ్రంథముల నెన్ని రచించలేదు? మహాఫ్రెడరిక్ రాజు కాడా? రాజులతో పోరాడలేదా? అత డెన్ని పద్యకావ్యముల రచింపలేదు? ఎన్ని గద్యకావ్యముల వ్రాయలేదు? అయిన నేమి అతనికి రాయలకు పట్టిన దుర్దశయే పట్టినది. ఏలయన, నాతడు రచించిన గ్రంథములను తన మిత్రుడగు వాల్టేరు మహాకవి కడకు పరీక్షార్థము పంప నతడు సరిచూచి వానిని ముద్రించుచు వచ్చెను. వాని నన్నిటిని వాల్టేరు మహాశయుడే రచించి యతని పేర ప్రకటించుచుండె నని గ్రుడ్డిలోకము ప్రచారము చేసినది.

ఇక భారతావనియందో సముద్రగుప్తుడు హర్షవర్ధనుడు, భోజుడు, బాబర్, వీరెల్లరును రాజులే. రారాజులే—కవిరాజులే. కృష్ణదేవరాయ లొక్కడూ కాడు? ఎన్ని గుండె లుండవలె. సంగీత, సాహిత్య సమరాంగణ సార్వభౌమ బిరుదాంకితుడగు శ్రీ కృష్ణదేవరాయల మహారాజే

ఆముక్తమాల్యదను రచించెనని ఘంటాపథముగా నొక్కి వక్కాణింపవచ్చును.

రాయల కంకిత మొసగిన మనుచరిత్రాది గ్రంథముల నాతడు కవిత్వప్రియుడని చెప్పుటయే గాక అతడు విరచించిన గ్రంథముల నేటిని బేర్కొని యుండలేదు. కాబట్టి అతడే గ్రంథములు వ్రాయలేదు. బాగుగా నున్నది. వాని నంకితము గొన్న తదుపరి రచించియుండ కూడదా? తిక్కన సోమయాజి కంకితము చేసిన "దశకుమార చరిత్ర"యందు అతని గ్రంథముల వేని నైనను కేతన యుదాహరించెనా? "మహాభారతము" కాదు, "నిర్వచనోత్తరరామాయణ"మ యినను లేద? కాబట్టి తిక్కన వానిని వ్రాయలేదనవలదా?

మనుచరిత్రము నేగాక ఆముక్తమాల్యదను కూడ పెద్దన వ్రాసినట్లీ క్రింది చాటుపద్యమువలన తెలియుచున్న దని చెప్పుచున్నారు.

చాటుపద్యము

సీ. ప్రౌఢ దీర్ఘ సమాసపదములు గూర్చి శ్రీ
 నాథుండు కూలార్చు నైషధంబు
దానితల్లిగ నల్లసాని పెద్దల తెల్పె
 ముదిమది దప్పి యాముక్తమాల్య
మాహించి తెలియరాకుండ సూరపరాజు
 భ్రమఁ గళాపూర్ణోదయము రచించె
నతిశ్లేషశబ్దవాగాడంబరం బొప్పఁ
 బస ఘటించెను మూర్తి వసుచరిత్ర
తే. నిట్టికవులకు నేను వాకట్టుకొలుపఁ
 జెప్పినాఁడ మదీయ వైచిత్రి మెఱయఁ
 పాండురంగవిజయమును బటిమ దనర
 విష్ణువరిష్ఠుఁడను రామకృష్ణకవిని.

పై చాటువు రాయలవారికి సమకాలికుడైన రామలింగడు వ్రాసినదని ప్రతీతి. నిజముగ మనము దానిని పరీక్షించిన ఆ చాటుపద్యమునందు "ఆముక్తమాల్య" మాహించి యను సంధి తప్పుగా నుండుటచే దానిని రామలింగడు మాత్రము వ్రాయలేదని తేటతెల్లమగుచున్నది. కావున ఆముక్తమాల్యద పెద్దన కర్తృక మని చెప్పుట అంధకారమువంటిది.

పై యన్నిటికంటె ప్రబలమైన కారణము గ్రంథమందే కలదు. రాయ లేకాదశినా డుపవసించి, విష్ణువు కడనే ఆ రాత్రి శయనించియుండ నా దేవుడు స్వప్నమున దర్శనమిచ్చి "ఆముక్తమాల్యద" ను తెనుగు సేయుమని నిర్దేశించెను. ఆ ఆనతిలో రాయలువారు రచించిన కొన్ని సంస్కృత గ్రంథముల నామములు సైతము కలవు. అట్టి సమయమున సాక్షాద్భగవంతునిచే నసత్యము లాడించుట కేరికైన మనస్కరించునా? ఆ గ్రంథమును పెద్దన్న చేత వ్రాయించి తన పేరు పెట్టుకొని కీర్తి పొందదలంచిన వాడు మనుచరిత్రలోని పద్యములనం దేల నుండనిచ్చును? శైలిభేదమునుబట్టియే యా గ్రంథము పెద్దనార్యుని కర్తృకము కాదని చెప్పవచ్చును.

పై నిదర్శనములున్నను, వాల్టేరు మహాకవిచే ఫ్రెడరిక రాజునకు పట్టిన దుర్దశ ఆముక్తమాల్య కర్తృత్వమునందు సంగీత, సాహిత్య, సమరాంగణ, సార్వభౌమ బిరుదాంకితుడగు శ్రీకృష్ణదేవరాయలవారికిని పట్టినది!

తన దాక వస్తే

by

B. RAGHUNATHARAO, IV U. C. IV B.

'మానవహృదయం అందరికీ ఒకే మాదిరిగా వుండొచ్చు కాని దాని ప్రవర్తన భిన్నరూపాలను ధరిస్తూవుంటుంది. అలాగే ప్రతి ఒకటీ దానిపుట్టుక ఒక్కటే అయినప్పటికీ దాని ప్రవర్తన మారుతూవుంటుంది. కూటికి లేనివాడు 'అన్నమో రామచంద్రా' యని అలమటిస్తూ వుంటే ఉన్నవాడు తిని జీర్ణించుకో లేకపోతాడు. బీదవాడు పెండ్లినాడు ఇద్దరే ఇద్దఱు మిత్రులతో సంతోషిస్తూ వుంటే ఉన్నవాడు చచ్చి నాడు ఇంట్లో బంధుమిత్రులతో విలపిస్తూంటాడు వానివారసుడు. లేనివాడు సంపాదించేందుకు పలుమార్గాలు చూస్తూంటే ఉన్నవాడు ఖర్చుపెట్టే మార్గం చూస్తూవుటాండు. రోగాలంతా ఆస్పత్రిలో రాత్రంతా మూలుగుతూవుంటే ఆరోగ్యవంతుడు ఆ రాత్రే సినిమాలో ఆనందిస్తూ యుంటాడు. ఇదంతా ప్లస్ మైనస్ కున్న భేదంఅంటే ఉన్నవానికి లేనివానికున్న భేదం. ఈ తారతమ్యాలు దైవనిర్ణయాలు కాబోలు' అనుకుంటూ రఘు బీచ్ లో సముద్రతరంగాల విజృంభణాన్ని చూస్తూ చల్లని గాలి పీలుస్తూ కూర్చున్నాడు.

రాత్రి భోంచేసి డాబాలో పండుకొన్నప్పుడు తిరిగి అట్టి తారతమ్యాలు ఎందుకున్నా యని ఆలోచింప సాగాడు. ఆలోచనా నిమగ్నుడై రాత్రి 12 గంటలకు పోలీసు స్టేషనులో కొట్టిన గంటనుబట్టి అర్థరాత్రి వేళయిందని అనుకొన్నాడు. కాని తన ఆలోచనలకు అంతమే లేకపోయింది. తన ఆలోచనలకు అంతే లేదా అన్న సమస్య ఏర్పడిందిప్పుడు. అంతమన్నది తప్పకవుంటుంది. ఎందుకంటే మొదలన్నది వున్నప్పుడు అంత ముంటుం దన్న విషయం తనకు బాగా తెలుసు. అయితే అది ఎప్పుడు కలుగుతుందా అనే సమస్యే. ఇప్పుడు వేసవికాలమవడము వల్ల రాత్రి దప్పికవేసింది. లేచి జగ్గులోని నీళ్ళు త్రాగి పడుకున్నాడు.

ఉదయం యథాతథంగా ఆఫీసుకువెళ్ళాడు. ఆఫీసులో తన మిత్రు లందరు వారి వారి పనులలో నిమగ్నులయి వున్నారు. సాయంత్రం 5 గంటలకు రఘు తన జీతాన్ని అందుకున్నాడు. జేబులో డబ్బు ఉన్నందువల్ల తనకు కావలసిన వస్తువులను చైనా బజారులో కొన్నాడు. ముచ్చట గొలిపే నూటు, మరికొన్ని విలువగల వస్తువులు తన సంచిలో వున్నాయి. వాటిని తీసుకొని కాఫీహోటలుకెళ్ళి కాఫీత్రాగి వద్దామని రామకృష్ణ భవన్ వెళ్ళాడు. ముందేమో వట్టికాఫీ తోటే లేచివస్తామని అనుకున్నాడు. కాని ఆ సప్లైయరు తన హోటల్లో కాఫీనే కాదు. మంచి మంచి స్వీట్లు, సావరి, కూల్ డ్రింక్సుకూడ వున్నాయి. ఏంకావాలో చెప్పుకోచూండ్దామని వెక్కిరించేటట్లు పెద్ద లిస్టు చేప్పేడు. అంతటితో రఘు నీకన్న నేనేమి తక్కువ అన్నట్లు కడుపునిండా ఫలహారంచేసి 1-5-6 బిల్లు సమర్పించి బయటపడ్డాడు. బస్సు స్టాపింగుకు వచ్చి బస్సుకోస మెదురుచూస్తున్నాడు. బస్సింకా వచ్చినట్లు లేదనుకొన్నాడు. నిజమే. అదిమనకు సంప్రదాయ సిద్ధమే కదా! అనుకొన్నాడు. కొన్ని నిముషాలు గడిచాయి; బస్సింకా రాలేదు. తాను పోవలిసింది 'వడపళని'కి బస్సు ఏఅర్ధ గంటకో కానిరాదు. ఆటో రిక్షాలో పోదా మనుకున్నాడు. కాని వృథాగా ఎందుకు డబ్బు పాడు చేయడం. ఇంతకు తనకు ఇంట్లో ఎవరున్నారని తాను తనరూమే. ఎప్పుడుపోయినా అడిగే దిక్కు లేదు. ఎవరో తన్ను మెల్లగా ట్రవుజరుపట్టి లాగినట్టయింది. రఘు కంగారుగా ఏ జేబుదొంగోనని తిరిగి చూచాడు. దైవవశాత్తు వాడు కాడు కాని ఒక చిన్నముష్టిపిన్నాడు సుమారు 8 సంవత్సరా లుంటాయి. దిగంబరుడుగా వున్నాడు. తైలసంస్కారం లేని వానిజుట్టు, చింపిరికండ్లు చూపరులకు అసహ్యం పుట్టుకొస్తుంది. వాడు సార్, ఒక పైసా ఇవ్వండి సార్ ఆకలవుతూంది అన్నాడు. తన దగ్గఱ చిల్లర లేదన్నాడు. వాడు తన కాళ్ళమీద పడబోయే సరికి వాడు వినేటట్టు లేడని అంతటితో 'క్యూ'లో పోయి నిలుచుకున్నాడు. వాడు అక్కడ వదలలేదు. ఈ దృశ్యాన్ని చూచి అందఱూ ఆనందింప సాగారు. రఘుకు ఆవేశంతోపాటు అవమానకరంగా తోచింది. 'పిల్లికి చెర్లాటం ఎలుకకు ప్రాణసంకటం' అంటూ ఏదో గొణిగాడు. సరే వీడిని ఎలాగయినా సాధించాలనుకున్నాడు. లేకుంటే ఈ వెధవ టోంపాయి తన్ను ఈలాగ సాధిస్తాడా. వీడెంత వీడి వయస్సెంత? అనుకున్నాడు. అంతలో ఒక వ్యక్తి ఈ వెధవలు మొండివెధవలు వదలరు అన్నాడు. ఇంకో వ్యక్తి పాపము కుఱ్ఱా డంటూ పైసా ఇచ్చాడు కాని వాడు మాత్రం రఘుని వదలలేదు. రఘు 'కూ'నుంచి బయటకు వచ్చి తాను ఏషాపులోనికోపోతే వీడురాడనుకొని బయలు

దేరాడు. కుఱ్ఱాడు వెంటపడ్డాడు. షాపులో కొనేదేమీ లేకపోవడంవల్ల హోటల్లోనికి వెళ్ళి ఇష్టం లేకపోయినా కాఫీ త్రాగుతూ వెధవ వెళ్ళిపోయి ఉంటాడు. ఇటువంటి వాళ్ళను ప్రోత్సాహించకూడదు. వీళ్ళను ప్రోత్సహించడమంటే దేశదారిద్ర్యాన్ని పెంచడ మన్నమాట. వెధవ ఎక్కడన్నా కష్టపడి బ్రకతరాదూ? తన దగ్గర నిజంగా పైసాగా చిల్లర లేదు. అయితేమాత్రం చిల్లరమార్చి ఇచ్చి ఉండే వాడే కాని తుంటరివెధవ తన్ను అంత మందిలో సతాయించాడు. తా నివ్వకుండా పోయింది సాధింపు కోసమే కాకపోతే మరెందుకు కాదు. అనుకుంటూ బయటపడ్డాడు. వాడు తన్ను వది లేగా! రఘుకు అంతటతో వాణ్ణి సాధించాలనే కోరిక ఎక్కువయింది. సరే వీడిని నాలుగుతన్నులు తంతే బాగుంటుందేమో నని అనుకున్నాడు. ఎలా తన్నడం? పబ్లిక్ బజారులో వాణ్ణి తంతే గోలచేస్తాడు. రచ్చవుతుంది. అందుకు ఉపాయ మాలోచించి హైకోర్టు కాంపౌండులో పడ్డాడు. నలువైపులా చెట్ల నీడ లుండడం వల్ల వ్యక్తికి గుర్తుపట్టడం కష్టమే అంతటితో వాని చెంపమీద నాలుగు వాయించాడు. వాడు మూర్ఛపడ్డ వానివలె నటించాడు అబ్బ! శని వదిలింది అనుకొని బస్సెక్కి రూము చేరుకున్నాడు.

రాత్రి పడుకొనేటప్పుడు తాను కుఱ్ఱవానిపట్ల ప్రవర్తించిన విధానాన్ని తలచుకొని అసహ్యించుకొన్నాడు. వాడు తన్ను పైసా అడిగినందుకు లేదన్నాడు. వాడు మొండిపట్టు పడితే వాడిని సాధించేందుకు హోటల్లో దాక్కొని రెండణాలు పెట్టి కాఫీ త్రాగాడు. పైసా బేడలో ఎనిమిదోవంతు. ఎందుకో వెధవసాధింపు. తన సాధింపువల్ల ఏం ప్రయోజనం! కుఱ్ఱవాడి చెంప వాచింది. తనకు అనవసరమైన ఖర్చు. ఇది అంతా డిగ్నిటీమెయింటెయిన్ మెంట్ అన్నమాట. పాడుడిగ్నిటీ, అందులో ఏముంది. నిన్నటిదినం బీచ్‌లో తనకు కలిగిన ఆలోచనకు అంతము దొరికింది. మానవుని కొన్ని సమయాల్లో తన్నావరించియున్న విషయాలను చింతిస్తూ తనపైనే భారమంతా వున్నదని చింతిస్తాడు. బుద్ధునివలె ఆలోచిస్తాడు. ఈ సత్యానికి తాను నిదర్శనం. తనుచింతించినంత మాత్రాన ఈ లోకంలోని భేదాభేదాలు తొలగిపోవు తారతమ్యాలు దైవనిర్ణయాలు చిన్నచూపుచూసే వారందరూ నిజంగా తమ గర్వంతో కాకున్నా తనవలె డిగ్నిటీ కోసమో సాధింపు కోసమో అలాప్రవర్తిస్తారు. లోకంలో చిన్నా పెద్దా, బీద ధనికులు అన్న భేదాలు లేకుంటే అది లోకమనిపించుకోదేమో అనుకుంటూ పడుకున్నాడు. తర్వాత రఘుకు భేదాల ఆలోచనే రాలేదు.

—

సుశీల

by

P. SUBRAHMANIAM, B. A. IV B.

(రవీంద్రుడు రచించిన **"Once ther was a king"** అను కథను అనువదించుటలో కొన్నిమార్పుల గావించి నందులకు పాఠకులు క్షమింతురుగాక)

అది ఒక సాయంసమయము. వాన మిక్కుటముగా కురియుచుండెను. నేను మాయింటి వసారాలో నొక మూల కూర్చుండి రాత్రి 7½ గం. వరకు వర్షము పడవలసినదిగా దేవుని ప్రార్థించుచుంటిని. కారణము నేను "ట్యూషన్"కు పోవలసి యుండుటయే. పైనపేర్కొన్న విధముగా నేను నాటక మాడుచుండగా మాబడిపంతులు **(Tutor)** గారి గొడుగు నాదగ్గఱకే కాసన్న మగుచున్న చిత్రమును గాంచగనే నాగుండె నీరైనది. కాని ధైర్యము చేసి, తెప్పరిల్లి యచ్చోట నిలువక ఒక్క పరుగున పాచిక లాడు మా అమ్మ, అమ్మమ్మల దగ్గరకు వెళ్లి "అమ్మా! నాకు తలనొప్పిగా నున్నది. ట్యూషనుకుపోలేను" అని మా అమ్మను ప్రార్థించితిని. పాచిక లాడుటలో నిమగ్నురాలై యున్న మాయమ్మ "**Tutor** వస్తే అబ్బాయికి ఒంట్లో బాగులేదని చెప్పి పంపి వేయవే" అని పనికత్తెకు ఆర్డరు వేసినది. ఆవిడ అర్డానిని శిరసావహించినదై యట్లే గావించెను.

పంతులుగారిని మోసగించితిమిగదా యను సంతోషముతో నుప్పొంగుచు ఒక్క కథను జెప్పుమని ముదుసలి యగు మా అమ్మమ్మనుకోరితిని. ఒక్క నిమిషముగూడ పరకాయించి అటు, నిటు, చూడని మా అమ్మమ్మ నామనవిని పెడచెవిని బెట్టెను. కథను వినుటకు ఆతురతతోనున్న నేను మా అమ్మమ్మను మరల తొందర బెట్టగా మాఅమ్మ బెదరించి నాకంక బెంగ మొగము జూపినది. కొంత సేపటికి పాచికలయాటయు పూర్తిగా వచ్చెను. పిల్లికి ఎలుకలన్న నెంతాశయో, కథలన్న అంతాశ నాకు, కావున నే ఆట సమాప్త మొందగనే మా అమ్మమ్మను కథ జెప్పమని గుర్తుకు దెచ్చితిని. అంతట నామె యీక్రింది విధమున కథ జెప్ప దొడంగినది.

"పూర్వ మొకప్పుడు శుద్ధోధనమహారాజు 'కపిలవస్తు' అను పట్టణమును పరిపాలించుచుండెను. ఆరాజు "అహింసాపరమోధర్మః" యను సూత్రము నవలంబించి రాజ్యమును బరిపాలించుటచే నెలకు మూడువానలు సక్రమముగా కురియుచుండెను. పాడిపంటలు సమృద్ధిగా పండుచుండెను. ప్రజలే కష్టములకు గురిగాకుండ సుఖముగా జీవించుచుండిరి. ఎచ్చోట వెలుతురుండునో అచ్చోటనే చీకటియునుండునన్న మనపూర్వికుల లోకోక్తి ప్రకారము ఏకొఱతయులేని ఆరాజ్యములో రాజునకు పురుషసంతానము లేకపోవుటయే కొఱతగా నుండెను. కొంతకాలమునకు రాజు తనజీవితముపై విసుగొంది అడవులకు వెళ్లి తపమాచరించి మగశిశువును బడయవలయు నన్నపట్టుదలతో తనరాణిని కుమార్తెయగు సుశీలను భవనమున వదలిపెట్టి పోయెను.

ఇట్లు కొన్నాళ్లు గడచినవి. "పువ్వు పుట్టగనే పరిమళము వ్యాపించునట్లు" రాజకుమార్తె నిండు జవ్వనియైన వార్త యందఱి చెవులకందెను. కాని రాజుమాత్రము ఇంటికిరాడాయెను. రాజకుమార్తె రజస్వలయయి నాలుగు వత్సరము లగుటచే సుశీలకు వివాహప్రయత్నములు జరుపు భారము రాణిపై బడెను. తనభర్త లేనిదే యెవ్విధమున నామె తనకుమార్తె విషయము తలపెట్టగలదు? కాన ఒకయుపాయమును తలపెట్టి భటులను బిలిచి "మీరు అడవులవెంబడి బోయి రాజునుగాంచి, ఒక్కరాత్రి రాజభవనమున భోజనము గావించి తిరిగి యడవులకు చేరునట్లుగా జెప్పి తీసుకరావలసినదని" అన యిడెను. వారును రాణి ఆజ్ఞను తలదాల్చినవారై యవ్విధముననే యొనరించిరి.

మరుసటి ఉదయము రాజు, రాజభవనమును జేరగనే తనంతట తానే పొంగిపొరలుచున్నటువంటి సంతోషమును రాణి పట్టరానిదియై స్వయముగా పలువిధములగు పదార్థములచే రాజును మెప్పింపగోరినదై వంటను పూర్తిగావించి స్వయముగ తానే రాజుగారికి వడ్డించెను. ఆసమయమున మందహాసము మొగమున తాండవ మాడుచుండగా, చిరునవ్వులు పెదవులపై చిందులు ద్రొక్కుచుండగా, మల్లెమొగ్గలవంటి పండ్లలోని కాంతులు దీపపుకాంతులతో సమ్మిళితమై ప్రకాశించుచుండగా, తనశరీరము దేదీప్యమానముగా మెఱయుచుండగా, నెమలిఫించముతో చేయబడిన విసనకఱ్ఱను చేబట్టి కనులకు మిఱుమిట్లు గొలుపు సుశీల తనతండ్రిప్రక్కన నిలబడెను. ఆలావణ్య లతికను గాంచిన రాజు సందిగ్ధావస్థుడై "ఎవరీమె?" అన్నట్లు, ప్రశ్నార్థకముగా రాణివైపు చూడ, అందులకు రాణి "ఈ బంగారుబొమ్మ నీయనుంగు కుమార్తెయేగదా, నీకు స్ఫురణకు రాలేదా" యని బదులుపల్కెను. అప్పుడా రాజు ఆశ్చర్యపడి "ఈ చక్కని చుక్కయగు నాకుమార్తెకు నీవేల యింకను వివాహము గావింపక యూరకుంటివి?" యని ప్రశ్నించెను. మనకోరిక సఫల మయ్యెను గదా యను సంతోషముతో, ఇదియే తరుణమనియెంచి రాణి 'మీరులేనిదే నేనెవ్విధమున వివాహ మొనరింతును'

అన్న పలుకుల వెలిబుచ్చెను. అంతట రాజు "ఇది ఏటి కర్మ? అడవిని వీడి యిచ్చోటి కేల వచ్చితిని" అని మదిలోన దలపోసినవాడై వెంటనే "నేను జెప్పు నిబంధనకు నీవు లోబడియుండవలయును సుమా!" యని రాణిని అడుగగా నామెయు సమ్మతించెను. "నేను రేపటి రోజున రాజభవనమును వీడిపోవునప్పు డెవరిని తొలిసారిగా గాంతునో యాతడే యీమెకు భర్త. అతనికే యీమె నిచ్చి నీవు పెండ్లి గావింపవలయును" అని యొక నిబంధనను రాజు పలుకగా దానిని రాణి శిరమునదాల్చినది. పాప మా సుశీల విధివిలాస మెవ్విధమున నున్నదో గదా!

వేకువజామున 4 గంటలకు కోడి కూసెను. రాజు శయ్యనుంచి లేచెను. రాణి, యుక్తవయస్కుడును, బుద్ధిమంతుడును నగునొకడు రాజు కంటి కగపడవలయు నని ఈశ్వరుని ప్రార్థించుచుండినది. బలాఢ్యుడును, ధీరుడును, వీరుడును, బుద్ధిమంతుడును నగు నొక లేబ్రాయపురాకొమరు డొకడు రాజుకన్నులకు గోచరింపవలయు నని కలలు గనుచు సుశీల వేయిదేవుళ్లకు మ్రొక్కుచుండెను. కాని సుశీలనో మెవ్విధమున పండునో గదా! రాజు ప్రయాణమునకు సిద్ధ మయ్యెను. రాణి, సుశీల, వేయి కండ్లతో దేవుని వేడుచుండగా రాజు బయలుదేరెను. భవనపుమెట్టుల నొక్కొక్కటిగా దిగుచుండెను. చివరకు కట్టకడపట్టిమెట్టున కడపటి అడుగు బెట్టెను. ఇక క్రింద అడుగు బెట్టగనే ఎవ్వరిని రాజు చూచునో యాతనికగదా సుశీల వివాహము జేసికొనవలసినది. పాపము! ఎంతపాపిష్ఠురాలా సుశీల! ఏమివిధి? ఏమని విన్నవింతు. సమిధ లేర్పఱచుకొనుచున్న 7 ఏండ్ల బీదబ్రాహ్మణ బాలుని గాంచిన రాజీ బాలునికే సుశీల నిచ్చి వివాహ గావింప వలయు నని రాణి కాజ్ఞాపించి అరణ్యంబుల వెంబడి వెళ్లిపోయెను."

మహావైభవముతో సర్వైశ్వర్యములలో తుల తూగుచున్న రాకొమరుని పెండ్లి గావించుకొనవలసిన సుశీల, విధికి బలియై, అమాయకత్వ మనుసముద్రములో ఒడ్డును గానక, సమిధ లేర్చుకొనుచున్న బీదబ్రాహ్మణ బాలునా వివాహమాడుట. ఇదియేనా రాజనీతి? ఇదియేనా రాజధర్మము? ఇదియేనా రాజు గావింపవలసిన న్యాయము? అక్కటా! ఏమి విధి? ఏమనివిన్నవింతు! ఈవిధిని తప్పించుకొనుటకు బ్రహ్మరుద్రాదులకైనను తరము గదా!—యని ఒక ఉపన్యాస మిచ్చి మరల కథను సాగింపుమని మా అమ్మమ్మను వేడితిని.

"బ్రాహ్మణబాలునకు, సుశీలకును వివాహము గావించిన తదుపరి యాతడు బడికి బోవుచు వచ్చుచుండెను. ఇవ్విధమున బడికి బోవుచు వచ్చుచునుండ, తనతరగతి విద్యార్థులు "మీ యింటియందు నీతో నివసించుచున్న ఆలేబ్రాయపు జవ్వని యెవ్వతె" యని ప్రశ్నింపసాగిరి. వారడిగిన ప్రశ్నలోని గూఢార్థమును గ్రహించినవాడైనందున "ఆమె యెవ్వరో కనుగొని మీకు మనవిచేసెద" నని వినయముతో బల్కెను. అంతట నబ్బాలు డిల్లు చేరగనే "ఎవ్వతెవీవు? నీచరిత మెట్టిది? నీవు నాతో నివసించుటకు కారణం బేమి? నీవు నా కపరిమిత ప్రేమపూర్వకముగా పరిచర్య చేయుటెందులకు"-యనుప్రశ్నలవర్షమును నామెపై కురిపించెను. అందుల కాబిడ్డ "నీకు రేపటి రోజున సమాధాన మిచ్చెద" నని పల్కి యాతని నూరడించి, గావింపవలసిన యుపచర్య లన్నియు గావించి యాతని నిద్దుర బుచ్చెను.

మరుసటిరో జాతడు కమ్మనికలలతో నిదురలేవగనే మొండిపట్టుపట్టి, యెవ్విధముననైనను ఈ సౌందర్యవతి యొక్క పుట్టుపూర్వోత్తరముల దెలిసికొని, పెండ్లి గావించుకొని సుఖమును, భోగభాగ్యంబులను, ననుభవింపవలయు నని మదిం దలచినవాడై "ఈరోజున నీచరితను చెప్పక తప్పదు. కాననిప్పుడే నీవు నిష్కర్షగా నుడువవలసిన దని పల్కగా, ఆబిడ యద్దానికి "ఈరోజురాత్రి భోజన మైనపిదప సావకాశముగా కూర్చుండి అన్ని సంగతులను సెలవిచ్చెద" నని యాతనిచేతిపై, మృదువైన తన చేతిని వైచి వాగ్దాన మొనరించెను.

సూర్యుడు పడమటకొండయందు జేరెను. మేతకై పోయినపశువులు, ఇంటిమొగము పట్టినవి, పక్షులు తమ తమ గూళ్ల జేరుచుండెను. నిమిషములతరబడి నల్లని చీకటియు ఆవరించినది. రాత్రియు సమీపించెను. వికసించిన పుష్పము దరికి భ్రమరము చేరగనే యాపుష్ప మెంత సంతోషపడునో యట్లే తనభర్తతోగూడ సుఖభోగములను నీరోజనుభవింప బోవుదును గదాయని పుష్పములతో శయ్యామందిరము నింపి భర్తకు భోజన మిడెను. ఆతడు భోజనమును పూర్తి గావించుకొని వెళ్లినతదుపరి, యామె మిగిలిన పదార్థములను మనసార మ్రింగి తాంబూలపు బళ్లెమును చేతధరియించి శయ్యామందిరములోనికి బ్రవేశించెను. అంత నామె వాడిపోయియున్న మొగముతో దీర్ఘనిద్ర బోవుచున్న తనభర్తను గాంచి యింతలోనే యీతని మోము వాడిపోవుటకు హేతువేమైయుండు నా యని దీర్ఘాలోచన గావించుచు నొకప్రక్కకు తిరిగిచూడగా, సర్ప మొకటి శయ్యను వీడి దాటిపోవుచుండుటను గాంచెను' అని చెప్పి మా అమ్మమ్మ కథను పూర్తిగావించెను.

యుక్తవయస్సులో నున్న నేను, మా అమ్మమ్మకథను పూర్తిచేయగానే ఏమిదేవుడు? ఎక్కడిదేవుడు? నిండు యౌవనము, కలకలలాడు మొగము, ధైర్యస్థైర్యములు నిండియున్న ఆయుక్తవయస్కుని కోరికను తీర్పతీసుకొని వెళ్లుటయా? యౌవనముతో నిండియున్న సుశీల శరీరము సుఖ మనుసంతోషమును అనుభవించుటకు సిద్ధపడియున్న సమయమున, నామెవాంఛను నిదేర్పక యామె బ్రతుకునే చీకటి చేసిన దైవ మొకదైవమా? న్యాయాన్యాయవిచక్షణ లేదా? డెబ్బదిఏండ్లు నిండి, అన్ని ఆశలు పూర్తిగావించుకొన్న మా అమ్మమ్మను తీసికొని వెళ్లకూడదా—యని దైవమును తిట్టుచుండగా "నాయనా! అన్నము తిందువు రారా!" యనిపల్కిన మాఅమ్మ ముద్దుమాటలను వినగానే వెళ్లిపోయితిని.

శ్రీనాథుని భాషాసేవ

by

A. RAGHAVAN, II D, III A GROUP.

ఆంధ్రకవితాప్రపంచమున పురాణయుగములోఁ జిరకీర్తి గడించిన మహాకవులలో శ్రీనాథుడు పేరెన్నికగన్నవాఁడు. అతఁడు క్రీ. శ. 13, 14 శతాబ్దములమధ్య జీవించియుండినట్లు శిలాశాసనములవలన తెలియుచున్నది. శ్రీమదాంధ్రభాగవత కర్తయగు బమ్మెరపోతనామాత్యుని సమకాలికు డితడు. సంస్కృతాంధ్ర భాషలందు అసమానపాండిత్యము గలవాడగుటచే ఇతనికి ఉభయభారతి యని కూడ పేరువచ్చెను. శ్రీనాథుడు సరస్వతీకటాక్షమునకు సంపూర్ణముగా పాత్రు డయ్యెను. ఇతని సీసపద్యములు విశిష్టమైన నడకగలవి. శ్రీనాథుని కవిత్వము గంగాప్రవాహమువలె జాల గంభీరముగానుండును. కథాసందర్భమునుబట్టి శైలి మాఱుచుండును. ఇతని రచనలన్నియు పామరజనోపయుక్తములుగానే యుండు ననుటలో సందియమావంతయు లేదు. ఆంధ్రభాషాప్రపంచమునకు శ్రీనాథమహాకవి చేసినంత సేవ మఱి ఏకవియును చేసియుండడని నొక్కి చెప్పుటలో సందియము లేదు. ఇక ఆమహాకవి యొక్క జీవితవిశేషముల నించుక పరిశీలింతము.

శ్రీనాథునిరచనాప్రావీణ్యము

శ్రీనాథుడు "చిన్నారిపొన్నారి చిఱుతకూకటినాడు" అనుపద్యమునందు తన జన్మస్థానము కర్ణాటకదేశ మని చెప్పుకొన్నాడు. పైపద్యము కాశీఖండములో నున్నది. ఇతడు తనపదునాల్గవయేట నే మరుత్తరాట్చరిత్రను రచించినట్లు చెప్పుకొన్నాడు. మఱియు నితడు శాలివాహనసప్తశతి, శృంగారనైషధము, భీమఖండము, వీథినాటకము హరవిలాసము మున్నగు గ్రంథముల రచించి ఆంధ్రవాఙ్మయమునకు ఆంధ్రభాషకు నపార మగుసేవ జేసెను. ఇతని రచనానైపుణ్యము శైలి మఱే కవికిని లభ్యము కాలేదని నొక్కి చెప్పవచ్చును. శ్రీనాథుని యత్యుత్తమ రచనలలో నొకటియగు హరవిలాసమును గూర్చి యించుక పరిశీలింతము.

హరవిలాసమును చదివిన ప్రతిమనుజునికిని శ్రీనాథుడు శివభక్తుడనుట స్పష్ట మగును. రచనావిధానమునందును కల్పనాచిత్రమునందును దానిని సమరించు కొనుటయందును నాతడు అందెవేసినచేయి. పతనావస్థలోనున్న ఆంధ్రభాషను శ్రీనాథుడు ఉచ్ఛస్థితికి తెచ్చె ననుటలో సందియము లేదు. హరవిలాసమునందలి గౌరీకల్యాణ మనుభాగమునుగూర్చి పరిశీలింతము.

పతివ్రతాశిరోమణియగు పార్వతి దృఢమనస్కయై పరమేశ్వరుని తన భర్తగా జేసికొను నుద్దేశముతో ఘోరతప మాచరించుచుండెను. ఇట్లు కొన్నిదినములు గడచెను. మాయావేషధారియగు శివుఁ డామె మనస్సును శోధించుటకై నొక వటువురూపము దాల్చి యామె తపస్సుచేయుచున్న స్థలమున కేతెంచెను. సుగుణముల రాశియైన పార్వతి యాతనికి నమస్కరించి యాశీర్వాదమును పొందెను. ఆ వటువుగూడ నచటనే తపము సేయ మొదలిడెను. ఒకనాఁ డా బ్రహ్మచారి పార్వతితో ఇట్లనెను. "తల్లీ! ఇంతటి చిఱుప్రాయములో నీవు దేని నుద్దేశించి యిట్టి భయంకరతపమును చేయుచున్నావు. నేనును విని సంతోషించెదను చెప్పుమా" అని అడిగెను. పార్వతి చిఱునవ్వు నవ్వి ఇట్లనెను.

ప్రళయముల కల్పించు వాడును లోకోపకారార్థమై రాక్షసుల వధించువాడును శ్మశానమే గృహముగాగల వాడును అగు పరమశివుని భర్తగా జేసికొను నుద్దేశముతో నే నీఘోరతప మాచరించుచున్నా నని చెప్పెను. అప్పుడా బ్రహ్మచారి లేచి నిలబడి పరమశివుని కఠినోక్తు లాడెను. ఈ సందర్భమున శ్రీనాథుని రచనాపాటవము ఉచ్చస్థాయిలో నున్నదని చెప్పుటలో సందియ మావంతయు లేదు.

సీ. రాయంచ యంచు జీరకు జోక యగు గాక
　　పచ్చియేనికతోలు పచ్చడంబు
హరిచందనాస్పదంబగు చనుంగవమీఁద
　　బట్టు జేకొనుగాక భసితధూళి
కమనీయచరణ లాక్షారాగరేఖచే
　　ముద్రితంబగుఁగాక రుద్రభూమి
కలితముక్తాఫలగ్రైవేయకంబుతో
　　దులదూఁగుఁ గాక పెంజిలువపేరు

తే. మనువు లెస్సయి యుండెబో మానవతికి
　　నివ్విధం బన్నలోకంబు లెల్ల నగర
　　యాహాహ! ముదిగొద నెక్కి భిక్షాటనంబుఁ
　　జేయఁబోవుట యనియు మేల్చాయ చున్నె!

యను పద్యము మూలమున శ్రీనాథుని పాండిత్యమును మనము తెలిసికొనవచ్చును. ఇక కిరాతార్జునీయము నందలి పద్యము లన్నియు నాణి ముత్యములే యనుట నిస్సందేహము.

తే. ఎవ్వడవురోరి నీవు నాయెదురఁ బాఱు
పంది నేసితి బాహుదర్పంబు మెఱసి
యెఱుఁగవుర యోరి నన్ను నీయింద్రకీల
పర్వతం బేలు వనచరసార్వభౌము.

కిరాతార్జునీయమునందు శ్రీనాథుడు అర్జునుని శాంత మూర్తిగాను కిరాత వేషధారియగు శివుని ముక్కోపిగను చిత్రించెను. ఇదియే శ్రీనాథుని రచనలో పేరెన్నిక గన్న సుగుణము. ఇట్లు ఆంధ్రకవితా ప్రపంచమున సాటి లేని మేటికవియై శ్రీనాథుడు అలరారుచున్నాడు.

ఉపసంహారము

శ్రీనాథుడు తన యవసానకాలమున మిక్కిలి కష్టముల పాలై మడిసినట్లు చెప్పుకొన్నాడు. మహారాజాస్థానముల గవిసార్వభౌముడై వెలసి మహాభోగముల ననుభవించియు దుఃఖములపాలై మరణించుట యాతని యౌవనదశలో నాడినయాటల ఫలితమే యని చెప్పవలసి యున్నది. ఇతడు మహాకవియై యుండియు బారలౌకిక చింతమై భగవంతున కొక కృతియైన నీక తన గ్రంథము లన్నియు నర్థలోభమున మనుజుల కిచ్చుట యాశ్చర్యకరమైన విషయము. సకల శాస్త్రపారంగతుడును మహాకవి సార్వభౌముడునగు శ్రీనాథుని జీవితము మిక్కిలి ప్రశస్తమని అందఱు నేకగ్రీవముగా నంగీకరింపవలసిన విషయము.

వేణీసంహారము - భీముఁడు

by

P. Subrahmanya Sastri, III B. A. Class IV B. Group.

భీముఁడు ధీరోద్ధత నాయకుఁడు. ఈతని ధైర్యౌద్ధత్యముల కీతని యసహాయ శూరత్వ మమిత బలసంపన్నత్వము వన్నె వెట్టుచున్నవి. మూర్తీభవించిన కోపమా యన్నట్లు శత్రువుల కీతఁ డగపడుచుండును. సులభక్రోధుఁడగుటచే నొక్కొక్క సమయమునం దుచితానుచితముల మఱచి మాటలాడుచుండును.

అవమానము సహించుట చేతగామిగా భావించు స్వభావము కలవాఁ డగుటచే కోపకారణములైన శత్రుచర్యలు తలంపునకు వచ్చినప్పుడు పెల్లుబుకు కోపము నాతఁడు నిగ్రహింపఁజాలక పోవుచుండెడివాడు. అట్టిసమయముల నన్నదమ్ములనుగూడ తృణీకరించు టాతనికి పరిపాటియై పోయినది.

ఆతనికోపమున కుపశమనము శత్రుపరాభవము, శత్రునాశనముగా కన్య మెఱుంగడు. ఈతడు ద్రౌపదిని చూడగానే యామెను పరిభవించిన దుశ్శాసన, దుర్యోధనాదు లాతని మనోనేత్రమునకు ప్రత్యక్ష మగుచుండురు. కోపావేశ పరవశుడై శత్రుసంహారమునకు ముందు కుఱుకుటయే గాని సమయాసమయము లాలోచించుట యాతని శక్తికి మించిన పని.

ఈతఁడు కేవలము కార్యశూరుడే కాని వాక్శూరుడు గాడు. అప్రతిహత ప్రతిజ్ఞుఁడుగా పేరు గాంచుటకే ప్రయత్నించును గాని ప్రతిజ్ఞాభంగము సహింపని మహాభిమాని. అందుచేతనే కౌరవపాండవుల కెక్కడ సంధి కుదిరిపోవునో యెక్కడ తనప్రతిజ్ఞకు భంగము వాటిల్లునో యని యాతఁడు తహతహలాడి పోయినాడు. రాయబారమునకుబోవు శ్రీకృష్ణునకు తన యభిలాష దెలిపి సంధి కుదురకుండునట్లు చేసికొని రమ్మని యెంతయో ప్రార్థించెను.

ప్రతీకారమును సకల శత్రుసమక్షమున బాహాటముగా నొనర్చిన గానియాతనిమనస్సునకు శాంతి యుండెడిదిగాదు. ఈతడొక్కొక్క సమయమునందు తమకుకల్గిన పరాభవమునకు ప్రతికృతిగా శత్రువులను చమత్కారముగా పరిహసించి తనకోపమును చల్లార్చుకొనుచుండువాడు. శ్రీకృష్ణునకు పరమభక్తుడుగాను పరమజ్ఞానిగాను నటించి తన కార్యమును చక్కగా సాధింపఁగల్గిన కార్యవాది.

మదగజమున కంకుశమువలె నీతనికి ధర్మజునాజ్ఞ యాతనికోపమున కడ్డు తగులుచుండెడిది. ఏమైనను కడకు అన్నమాటకు జవదాటె నని యప్రతిష్ఠ పాలు గాకుండ తనయకుంఠిత పరాక్రమముచే ప్రతిజ్ఞను పాలించి కృతకృత్యు డయ్యెను.

తిమ్మనార్యుని సత్య

by

B. SUBRAHMANIAM, B. A. (Hons.)

(గతసంచిక తరువాయి)

శ్రీ కామేశ్వరకవి కృష్ణుని సమర్థించినాఁడు. శౌరి 'వలపుల బాగు మీఱి సాగిలె'నని. (భావ మెంత రసవత్తరము!) కాని తిమ్మనకు సత్యపై మక్కువ యెక్కువగాన సత్య తన్నుటను సమర్థించుచున్నాఁడు "పేరలుకం జెందినయట్టికాంత లుచితవ్యాపారముల్ నేర్తురే" యనుటచే.

'జగన్నాటక సూత్రధారి' కెంతటి యవస్థ! పాదతాడనచే నాతఁడు మన్మథరాజ్యప్రాపితుఁ డైనాఁడఁట. ఎంతటి యౌచితి! వామపాదమున తొలఁగిం ద్రోయునపు డైన పట్టాభిషేకమహోత్సవమం దుంపఁబడిన కిరీటము పై నామె పాదరజోలేశము నాలుగక్షతలై పడిన దనియా? తిమ్మన యిమ్మెయి వర్ణించు టేటిపాడి! జగన్నాటక సూత్రధారి మ్రొక్కఁగా నామె పాదముల యరుణకాంతి కిరీటపు మణికాంతులకుఁ గొంత వన్నియ వెట్టిన దనిన పసిఁడిచాయలనీను తెలివ మేను అరుణ మైనపు డామెయొడలి రక్త మెంత సలసల క్రాఁగియుండినదో మఱి! అట్టియెడ మణులకాంతి యా పాటలకాంతికి తూర్పు. రక్తిమ యధిక మగుటతో నుద్వేగమును నధిక మైనది.

ఇంతకును కృష్ణుఁ డేమన్నాఁడు? 'నీవు తాఁచినది నాకు మన్ననయ' అని. "అమరుకకావ్య" కర్తయు—

"సాలక్తకేన నవపల్లవకోమలేన
పాదేన నూపురవతా మదలాలసేన
య స్తాడ్యతే దయితయా ప్రణయాపరాధా
త్సోఙ్గీకృతో భగవతా మకరధ్వజేన"

యనినాఁడు. ప్రణయాపరాధమువలన ప్రియ యడుగుతామరలచే నెవఁడు తన్నఁబడునో యాతఁడు మదనదేవునిచే మెచ్చుకొనఁ బడునఁట! కృష్ణున కింతకన్నను గావలసిన దేమున్నది!

తాడనతో నాతని తనువు పులకరించినది. పులకాగ్రకంటకము లామె పాదపల్లవమున కేమి బాధ కలిగించినవో యని నొచ్చుకొనినాఁడు.

ఐనను కృష్ణుడు :—

"అంగనామణి యైన యల్ల రుక్మిణి యుండ
యువతి యైనట్టిజాంబవతి యుండ
నసమానలక్షణ యల్ల లక్షణ యుండఁ
గాంత యైనట్టి సుదంత యుండ
సువచోభినందన సూర్యనందన యుండ
నందగత్తియ మిత్రవింద యుండ
ననిశసేవోన్నిద్ర యగుభద్ర యుండంగ
నాథాశయజ్ఞ యారాధ యుండ
మఱియు వేవేల గరితలు మానవతులు
స్వామినగరను గల రైన వారిలోన
నెవ్వతెఁ దలంచ కయ్యయో గర్వయైన
సత్యఁ దలపోసి చాల వాచార నేల?"

ఈ ప్రశ్న కుత్తరముగా శ్రీ కామేశ్వరకవి యొక ప్రబంధమునే నిర్మించినాఁడు. కాని మన కేయుత్తరమును దోఁచకున్నది. ఏమో యెవ రెఱుఁగుదురు? సత్య యాతనికి మందుఁ బెట్టినను పెట్టియుండవచ్చును. అయ్యలరాజు నారాయణామాత్యుఁడు—

"గంబూరమును జాజికాయ లుమ్మెత్తవి
త్తులు మర్లుమాతంగి కలువగడ్డ
పచ్చయెన్నులు కోష్టు పచ్చిక మంచేనుఁ
గమదము గుల్లసున్నమును రుద్ర
జడవేరు వస ఖురాసానివాముకు పుడు
కలపోలుగాడు మైగారుచెమట
నీ రావు గజ్జల చేరినమష్టును
గాల్మడి ఆతంటుగాను నూరి
కలయ గురిగింజలం తేసి గుళిక లమరఁ
జేసి నీడనె యారించి"

తీసిన మందొకటి తన "హంసవింశతి" యందు రతిసేనకై తయారించినాఁడు. ఆ మం దింత యాకుమడుపుతో నొసఁగినఁ జాలును. ఎట్టి నాయకుఁ డైనను నాయికకుఁ జిక్కి చొక్కుచుఁ దిరుగ వలసినదే.

కృష్ణుఁడు సత్యకుఁ జిక్కుటకు మనము మఱియొక కారణముఁ గూడఁ జెప్పుకొనవచ్చును. ముక్కుతిమ్మనకు ముద్దియ యందు మక్కువ యెక్కు వై పురుషులమీఁద దండెత్తి యుండవచ్చును. కృష్ణరాయని యలుకఁ దీర్ప నీప్రబంధము విరచించినటుల గాథ యొండు కలదు.

ముక్కు తిమ్మన యరణపుకవి. మహారాజ్ఞి కటాక్షమునకుఁ బాత్రుఁ డగుటకు వారి ప్రణయకలహముఁ దీర్ప నుంకించియే యీ ఘట్టమున కృష్ణరాయని ధ్వనించుచు కృష్ణుని చిత్రించి యుండ నోపు నని యూహ సేయఁదగియున్నది.

సత్య హరిచందనకోటరమునకు నాగతరుణియుంబోలె పోయినది కదా! కృష్ణుని విన్నపములతో కోడెత్రాచు లేచినది. కరాళగరళము గ్రక్కినది. ఆసెగలకు నీలినీరద శుభాంగుని శుభాంగము మఱింత నల్లబడి యుండ నోపు. ఇప్పట్టున మన 'నాగాంబ' జ్ఞప్తికివచ్చుచున్నది. ఆమె యార్భాట మింతింతయా! మానవతికదా! మఱియు సౌందర్యవతి; మహనీయ సౌభాగ్యవతి. పై పెచ్చు "మాటకారి" కనుకనే యమ్మానినీతిలకము కచపంక్తి ముడి వ్వీడదోఁపుచు, చీరచెఱఁగు వేమఱు సవరించుచు, నిశితదృష్టులఁ జూచుచు నధరపల్లవము చలించుచుండఁగా తర్కమునకు దిగినది.

ఇంతవఱకు ముక్కు తిమ్మన కృష్ణుఁడు రసికుఁ డని వాదించినాఁడు; సమర్థించినాఁడు. కాని సత్య యేమనుచున్నదో చూడుఁడు: "ఎఱుంగునే పసులకాపరి భావజమర్మకర్మముల్" అని. నీవు 'వల్లవీకింకరుఁడ' వనినది. నీయబద్ధములు 'మాకు' రుచింప వని రాజఠీవి నిలుపుకొన్నది. గొల్లపిల్లల యిల్లులఁ బట్టి తిరుగువాఁడ వని దెప్పి పొడిచినది. 'దేవకీదేవి నన్ను పెద్దగ మన్నించును. నీ వేమి లెక్కలోని వాఁడవు గా' వని సాభిమానముగఁ జాటుకొన్నది. న న్నెవ్వతెగాఁ జూచితివి? మానరహిత మైన బ్రతుకు నా కేల? నల్వురు నగకమున్న యసువులఁ బాసెద నని తర్జించినది. మార్గాంతరము గానక కృష్ణుఁడు బుజ్జగింపఁ గడఁగి నాఁడు. 'ఓ లలితేంద్ర నీలశకలోపమకైశిక! పారిజాతవృక్షమును నీ పెరటిచెట్టుగ నాటింతు' నని ప్రతినఁ బట్టినాఁడు. అంతటితో నామె ముఖచంద్రునిఁ గ్రమ్మిన మేఘమాలికలు తొలఁగి పోయినవి. చంద్రనిభానన యాననము చంద్రిక లీనినది. అంబుదశ్యాముని మేఘగర్జిత మధుర వాక్యములకు సత్య నీపలతికవోలె కనుపట్టినదఁట! సఖీమయూరికలు సెలరేఁగిన వఁట! కృష్ణుని హృదయోద్యానమునకు నవవసంతము ప్రారంభ మైనది.

యదుకులతిలకుఁడు పారిజాతవృక్షమును గొనిరా నమరావతికిఁ బయనించినాఁడు. ఆయన బాసతో సత్య తెప్పరిలినది కదా! ఇఁక కృష్ణుని యదృష్ట మేమందుము. సత్యతో వనవిహారములు, జలకేళి యన్నియు నాతనికి సమకూడినవి. అమరావతియందు తన్నందఱు పెద్దగాఁ జూచుచుండఁగా దొంగతనమునకు దొరకొనినాఁడు. గ్రహచారబలము! పారిజాతవృక్షమును వ్రేళ్లతోఁ బెకలించినాఁడు. కృష్ణుఁ డెంత విష్ణ్వంశసంభూతుఁ డైనను నింద్రుఁ డూరకుండునా? యుద్ధమునకు దిగినాఁడు. మానిసి యైన గదా కృష్ణుఁ డోడుటకు? గెలువనే గెలిచినాఁడు. ఓడిన వాసవుఁడు కృష్ణునెదుట మోము వంచినాఁడు. అంతట నవతారపురుషునకును మానవస్వభావము తప్పిపోలేదు. తన విజయమున కుబ్బి తబ్బిబ్బైనాఁడు. విజయము సాధించినది ప్రియురాలి యెదుట కదా! కావుననే కామినిమ్రోల కృష్ణుఁ డింద్రునిఁ జూచి హాసగర్భిత క్రోధోక్తుల నగినాఁడు. 'అచ్చరలేమ లెల్లనగ౯' వచ్చిన వాసవుఁ జూడు మని చులకన చేసినాఁడు. అచ్చరలేమలు కృష్ణుని చెయిదికి నగియుందురు గాని యింద్రుని చేఁతకుఁ గాదు. ఐనను నేపాప మెఱుఁగని సురాధిపతి కెంత గతి పట్టినది. మఱఁదలిమ్రోల ముఖ మెటుల వంచినాఁడో మఱి!

కృష్ణుఁ డింద్రునిపై మాటలపసఁ బ్రయోగించినాఁ డనిన సత్యయు శచి నూరక పోనిచ్చినదా! ఆమెను సవాలునకుఁ బిలిచినది. వనపాలురు యదుప్రవీరు నడ్డగించి 'ఇది నీకు తగునా' యనుటయె తడవుగ సత్య బదులిచ్చుటకు నుంకించు వల్లభుని కరసంజ్ఞ మార్చి, జాఱుకొంగు సవరించుచు, వీడినకొప్పుఁ బల్మఱు దోఁపుకొనుచు, నిశితదృష్టులఁ జూచుచు 'వనపాలకులారా! బాగుగా వినుఁడు! పాల్కడలి నుద్భవించిన యీవృక్షమును గొనుటకు నింద్రుఁ డెవ్వఁడు, యింద్రాణి యెవ్వతె? పారిజాతమునకుఁ దోబుట్టువు లగురమను, కౌస్తుభమును నెవ్వఁడు గైకొనెనో యాతఁడే యిద్దానిఁ గూడఁ గైకొనుఁగాక! అతఁ డేల? నేనే కొనిచనుచున్న దానను. 'వీరపత్ని' యేని మీశచీదేవిని తన ప్రాణపతి నాజికిఁ బంపమనుఁడు. ప్రాణములతోఁ బోవునేమో చూచెద' నని పలికినది.

ఇంద్రుఁ డేమి చేయఁగలడు? పారిజాతము నుపేంద్రున కిచ్చి చేయి జాఱిన దాని కేమి సేయుద మని సరిపెట్టుకొనినాఁడు. ఎటులను సత్య తనపంతమును నెగ్గించుకొనినది. 'సత్యభామావిధేయుఁ' డుండువఱ కామె కేమికొదువ!

సత్య ప్రబంధ మాద్యంతము ప్రౌఢ. ఆమెపలుకులయందు ప్రౌఢి యెన్నఁడును మఱుఁగువడ లేదు. ఆమె సౌందర్యగర్విత, జ్యేష్ఠ, వాగ్విదగ్ధయు. ప్రణయకలహమును కళగ సాధింపఁ జాలునది. ఆమెదే యన్న కృష్ణునదంతకన్నను మోటుసరసము. అది యాకాలపు తీరేమో! ఏది యెటు లున్నను నీమె కలికితనమును, కలితనమును మెలివేసికొని చాలకలిత మై కృష్ణునికన్నను కవుల నెక్కుడుగ నాకర్షించినవి.

మన మానసాంబరవీథిని వరూధిని వెలుఁగునిచ్చు జిలుగు జాబిల్లి! సత్య యొక వేగుఁజుక్క!! గిరిక యొక సౌదామిని!!!

శ్రీ కృష్ణదేవరాయలు - ఆముక్తమాల్యద

by

M. KRISHNAMOORTHY, III CLASS, I-B GROUP.

పురాణేతిహాసములు కేవలము విషయప్రధానములు. తరువాతికాలమున కవులకు రసమునందు దృష్టి యేర్పడెను. తత్ఫలితముగ ప్రబంధ ముద్భవించెను. శ్రీ కృష్ణదేవరాయలు విజయనగరరాజ్యాధినేత యగుట యీ ప్రబంధయుగమునవే. ప్రబంధమును శబ్దప్రధానముగా చేసిన కవులలో నగ్రగణ్యుడు కృష్ణదేవరాయలు. అందువలననే యీతనిని ఆంధ్రవాఙ్మయమున యుగపురుషుడని యనవచ్చును. ఈతడు సకలకళాభోజుడు. ఈయన విరచితమే 'విష్ణుచిత్తీయ'మను నామాంతరము గల ఆముక్తమాల్యద. ఈ యుత్కృష్టగ్రంథములో మాలదాసరి భక్తిప్రపత్తి వర్ణిత మైనది.

శ్రీకృష్ణదేవరాయలు సంగీతసాహిత్య సమరాంగణసార్వభౌమ బిరుదాంకితుడు. ఇందుకు నతని యాస్థానమం దున్న యష్టదిగ్గజములతో పాటు సరస్వతీ పీఠము నధిష్ఠించిన మహారాజు శ్రీకృష్ణదేవరాయలు వీరవైష్ణవుడు. భగవదనుగ్రహమునకు భక్తి ప్రధానము గాని, జాతి ప్రధానము కాదనుటకుగాను మాలదాసరియొక్క చిత్తశుద్ధి, స్థిరభక్తి కన్పఱిచిన రాయలవైష్ణవభక్తి అపారమని తెలియుచున్నది. ఇందుకు మాలదాసరి కథయందలి యీ దిగువ పద్యములు తార్కాణములు.

1. "కలఁ డొకరుండు పేరు గొనఁ గాని కులంబు మదీయభక్తుఁడి"

2. "జాత్యుచితచరిత్రమ"

రాయల దృష్టి సూక్ష్మదృష్టి యని చెప్పవచ్చును. ఆయనకు లోకానుభవము కూడ సమగ్రమని మనకు మాలదాసరి కథనుండి తెలియుచున్నది. రాజభోగములతో దూగుచు, క్రిందకాలైన మోపెడు కష్ట మయినను నెఱుగని రాయలు అనేకజాతుల ముండ్ల పొదలను, పాడుపడిన ప్రదేశములను వర్ణించుటలోనే మనకు తెలియుచున్నది. క్రింది పద్యమిందుకు తార్కాణము.

"ఇడిసిన యిడుపుల యెడలఁ బ్రేసను త్త రేనుగసింద కోరింద పొదల"

రాయలసంస్కృత శబ్దశాస్త్ర పాండిత్యము అసాధారణము. శబ్దోపదేశమున నిది మనుచరిత్రమునకు పైదని చెప్పవచ్చును. ఇంతవఱకు నెవ్వరును నింత గాఢ సంస్కృతమును వాడుక చేయలేదు. పద్యమం దెక్కువ సంస్కృత పదములే గన్పట్టును. భావవిన్యాసము ఎంతో నేర్పుతో వానిలో నిమిడించును. ఈ క్రింది పద్యములలో నిది గానవచ్చును.

1. "గండాభోగముల న్మదస్రుతులహరుల్ — గప్పనుతుల్ పాడి యా"

2. "కాంచె నవ్వైష్ణవుఁ డర్ధయోజనఝుటా -ఘాటోత్థశాఖోపశాఖా"

రాయల సంస్కృతగ్రంథములు, మదాలస చరిత్రము, సత్యభామాప్రీణనము, జ్ఞానచింతామణి, సకల కథాసార సంగ్రహము, రసమంజరి. పిమ్మట తెనుగులో విష్ణుచిత్తీయము లేక ఆముక్తమాల్యదను సంతరించెను.

రాయలశైలిలో గలక్లిష్టత, భావవిన్యాసము, స్వాభావిక వర్ణనావైశద్యము మన కాముక్తమాల్యదలో ప్రస్ఫుటములగు చున్నవి. ఈతని పాండిత్య మపారము, అద్వితీయము. తెలుగున నింతకన్న ప్రౌఢమైన ప్రబంధము వేఱు లేదు. రాయల రచన నారికేళపాకము. సులభముగ జీర్ణము చేసికొన తగ్గది కాదు. కల్పనము పాషాణకల్పనము. అంత కాఠిన్యతను సూచించును. ఉత్ప్రేక్షోపమలు రాయలు మెచ్చిన కవన గుణములు పదలాలిత్య మెంతో సామ్యముగా నుండును. రాయలు జ్ఞాని. జ్ఞాన చింతామణివలన నిది మనకు తెలియుచున్నది. కవితామాధుర్యము 'రసమంజరీ ముఖ్యకావ్యరచన' వలన తెలియుచున్నది. ఈ లక్షణము లన్నియు మన కాముక్తమాల్యయందు దేదీప్యమానములు. రాయలశైలి అపూర్వశబ్దములతో కూడి యుండును. 'ఝాటము' (సమూహసూచన)ను పెక్కు పర్యాయము లుపయోగించుట మాలదాసరికథయందు మనకు కానవచ్చును. వీని కన్నిటికిని సరిసమాన మైనట్టి రాజనీతిజ్ఞుడు.

చాలకాలముగ ఆముక్తమాల్యద పెద్దనచే విరచితమా లేక రాయల విరచితమా యని వాగ్వివాదములు జరుగుచుండెను. కాని యిప్పటికి నది నిర్ణయాము కాలేదు.

శ్రీకృష్ణదేవరాయల సంస్థానమున నష్టదిగ్గజము లనెడి యష్టకవులలో ఆంధ్ర కవి తాపితాపితామహు డని వన్నెకెక్కిన పెద్దనామాత్యుడే ఆముక్తమాల్యద యొక్క కృతికర్త యని కొంతమంది కవుల యభిప్రాయము. దీనికే క్రింది కొన్ని సాక్ష్యముల చూడవచ్చును. కాని యిది నేను స్థిరపఱచలేను.

1. పెద్దనామాత్యుడే యాముక్తమాల్యదను రచించి. కృష్ణదేవరాయల పేరు పెట్టినట.

ఇంత యుత్కృష్టగ్రంథమును రాయలు వారి పేర పెట్ట పెట్టవలసిన అగత్య మేమి పెద్దనామాత్యునకు కల్గెను. ఆతడు తనపేరనే నుంచుకొనకూడదా!

2. రాయలు రచించిన సంస్కృతగ్రంథములలో నొకటైన "రసమంజరి" భానుసూరిచే రచింపబడినదట. కాని రాయలు రచింపలేదట. అదియును గాక రాయలు రచించిన సంస్కృతగ్రంథము లెచ్చటను నీ దేశమున కానరాకుండుట. అవి వాఖ్యానాదులం దైనను కన్పట్టక పోవుట. అందుచే రాయలకు కవిత్వమే తెలియ దని.

ఇది యెంత మాత్రము దురూహ్యము. ఒకడు తన గ్రంథమునకు పెట్టుకొనిన నామము, ఇంకొకడు తన గ్రంథమున కేల పెట్టుకొనును. అందుచే వేఱొక్క గ్రంథము "రసమంజరి" యనుపేర భానుసూరిచే రచించ బడినదై యుండవచ్చును. విద్యాపారంగతుడు, సకల కళాభోజు డైనరాయ లింకొకని గ్రంథమునకు తన పేరు పెట్టుకొనునట్టివాడా! ఎంత మాత్రమును గాదు.

3. రాయల నిజవంశమునుగూర్చి పెద్దనామాత్యుడు తన మనుచరిత్రములో పేర్కొన్న పద్యములు రాయల ఆముక్తమాల్యదయందును, దశావతారవర్ణనములందును కలవట.

దీనివలన రాయలు ఆముక్తమాల్యదను రచించలేదనుట యుచితము కాదు. తన సభ్యు లావర్ణనల పాడిరని అతడే తెల్పునటుల యాముక్తమాల్యదనుండి తెలియుచున్నది. వారు పాడినపాటను ఈయన ప్రజ లందరికి తెలియునట్లు అనువదించి యుండవచ్చు.

4, రాయలికిని, పెద్దనకును సమకాలికు డైన రామ లింగకవి ఆముక్తమాల్యద పెద్దన కృతమే యని తెల్పె నను చాటు పద్య మొకటి గలదట.

5. ఆముక్తమాల్యద ప్రథమవ్యాఖ్యాతలైన గుడిపాటి వేంకటకవి, శ్రీనివాసాదులు యీ గ్రంథమును పెద్దన కృత మని నుడువుట.

6. ఆముక్తమాల్యదకవి వీరవైష్ణవుడు. శివుడు, శైవమును సహింపడు. కాని రాయలు శివుని సహింపని వాడు గాడు. దిగ్విజయానంతరము శివక్షేత్రములను సేవించి సత్కరించినాడు.

అట్లైన పెద్దన తన మనుచరిత్రములో శివస్తుతిని గొప్పగ కావించినవాడు. విశిష్టాద్వైతసార మగుఆముక్త మాల్యద నెట్లు రచించును.

అందుచే వాదము లెట్లున్నను, రాయల వారు ప్రతి భావంతులు, కవితా స్త్రీలోలురును. అందుచేతనే అష్ట దిగ్గజములను కొలువునచేర్చిరి. కవితగూర్చి తెలియక పోయిన, ఆయన వారి నేల బహువిధముల బహూకరించును? అందును పెద్దనవంటి ఆంధ్రకవితా పితామహుని సహవాసబలిమిచేత విద్యావంతు డైనరాయలు ఆ యుత్కృష్టగ్రంథము నెందులకు వ్రాసియుండ గూడదు! అందువలన పెద్దనామాత్యుని తోడ్పాటున నేమి, తన సామర్థ్యమువల్ల నైన నేమి, శ్రీకృష్ణదేవరాయలే యాముక్తమాల్యదను రచించెనని మనము నెన్నవచ్చును.

———

BOOK REVIEWS

SOCIAL SURVEYS

—D. Caradog Jones·

(Hutchinson's University Liberary London, 1954) page 232, $7\frac{1}{2}'' \times 5''$, 7 sh. 6 d.

This book is intended for students of Social Sciences. It can serve as a simple text-book for scholars who have interest to study the environment in which they are placed. The pioneers like Booth, Rowntree, Bowley, Allen and Jones have done great service in this field of enquiry. So, the book very rightly devotes much space to give an appraisal of their surveys. As the author says one must be interested in this sphere of knowledge should certainly study the standard books on this subject by Professor A. L. Bowley and Mr. Seebohm Rowntree. Special mention must be made of the following books in this connection: *Poverty: A study of Town Life; Food, Health and Income,* (Macmillan & Co,); *Has Poverty Diminished?* (G. Bell & Sons. London School of Economics, London); and *The New Survey of London Life and Labour* (Staples Press).

But even those who do not find within their reach the aforementioned books, would be in a position to know the nature and techniques employed by the poineers in this field, by studying this good book. It covers the history of surveys conducted in London, York, New London, Second York, and Merseyside. In conclusion, Mr. Jones gives a critical account of the main issues before the social scientists who desire to get first-hand account of the changing patterns of socio-economic life in rural and urban areas. The students of the Colleges in the city and in the districts, are sure to find this little hand-book not only interesting to read but also suggestive of new ideas for conducting valuable surveys of the areas surrounding their own home or College.

—V. Shanmuga Sundaram.

A CRITIQUE OF WELFARE ECONOMICS

—I. M. D. Little·

(Oxford, 1953, page 276, $8\frac{1}{2} \times 5\frac{1}{2}''$ 21 Sh.)

Since the publication of the volume "*Economics of Welfare*" by A. C. Piguo, one may say that no other book of comparable standard on the subject as the book under review was published. Even A. P. Lerner, in his recent book, "*The Principles of Welfare Economics*" accepts that there are many major obstacles in the way of formulating new and enduring Principles of Welfare Economics.

Brave as this erudite scholar is, he begins his book, with a clear statement that he does not attempt merely to codify and to analyse the materials on the subject. He unapologetically quotes G.H. Hardy: "Statesmen despise Publicists, Painters despise Art Critics, and Physiologists, Physicists, or Mathematicians have usually similar feelings; there is no scorn more profound, or on the whole more justifiable, than that of the men who make for the men who explain. Exposition, criticism, appreciation is work for second-rate minds". *A Mathematician's Apology P. 1.* No doubt there is exposition as well as criticism in this book. And the refreshingly good features of the book are the faultless logic, the meticulous use of economic terms and the discerning application of mathematical tools. His use of Index Number for the choice-criterion $\Sigma P_a Q_a > \Sigma P_a Q_b$ and the simplification of Kaldor—Hicks Production Potentials, $\Sigma P_2 Q_2 > \Sigma P_2 Q_1$ and $MP_1 Q_1 < P_1 Q_2$ may be cited as origina techniques.

The first three chapters deal with thf nature of the modern utilitarian economy and its central problem, namely, the consumers' behaviour. The subsequent four chapters relate to optimum production and distribution of goods, in keeping with the idealso

Welfare Economics. Lastly, there is the original part of this book, which unfolds the main criteria that govern the actions of modern economic communities in relation to Public Enterprise, National Output, International Trade and Redistribution of Wealth. And one who reads only the last chapter (XV) entitled "Conclusions" will be lead to believe that the book is really a "study of the usage of influential and persuasive language in economics" in favour of welfare economics. In fact several valuable conclusions are found in every one of the fourteen chapters, which could be read with great benefit by professional students of the subject, as well as by those interested in knowing the mysteries of Welfare Economics.

—*V. Shanmuga Sundaram.*

SWAPNA VASAVADATHAMU (Translation for Bhasakriti): Translated by *T. Kothandaramaiah, Lecturer in Telugu, Sir Thyagaraya College, Madras-21.* (pp. 144, Price Rs. 1-8-0.)

స్వప్నవాసవదత్తము—భాసకృతికి తెనుగు. అనువాదకర్త : తిమ్మావజ్ఝల కోదండరామయ్య, ప్రధానాంధ్రోపన్యాసకుఁడు, సర్ త్యాగరాయకళాశాల, మద్రాసు-21. పుటలు 144 వెల : రు. 1-8-0

1912 వ సంవత్సరమున మహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిగారు తిరువాన్కూరునుండి భాసునివని 13 నాటకములను ప్రచురించిరి. అప్పటినుండి సంస్కృతసాహిత్యప్రపంచమందు గొప్పసంచలనము బయలుదేరినది — ఆనాటకములు భాసుడు వ్రాసినవేనా, కాదా, యని.

అంతవఱకు భాసుడు నాటకకర్త యనియు, ప్రసిద్ధుఁడనియు, కాళిదాసు, రాజశేఖరుడు మున్నగువారి వ్రాఁతలవలననే తెలియుచుండెను.

భాసకవి రచించినవానిలో మిక్కిలి పేరుపొందినది స్వప్ననాటకము లేక స్వప్నవాసవదత్తము. దీనినిగుఱించి వివాదము లేదు. పూర్వకవులును, నేటిపండితులైన కీత్, సుక్తంకర్, దేవధర్ మొదలగువారును ఏకాభిప్రాయులై యున్నారు. స్వప్నవాసవదత్తము భాసునినాటకములలో నేకాదు. సంస్కృతసాహిత్యమందే ఒక అమూల్యమైన రచన. ఇది ఇంగ్లీషు, జర్మన్, యిటాలియన్ మొదలగు పాశ్చాత్యభాషలలోనికి గూడ అనువదింప బడియున్నది.

శ్రీ కోదండరామయ్యగారు దానినే తెలుగునందు అనువదించిరి. ఇంతకుముందే దీనికి అనువాదములు మనభాషలో నున్నవి.

సంస్కృతమునుండి మనభాషలోనికి గ్రంథములను అనువాదము చేయునాచారము నన్నయకాలమునుండి వచ్చినదే. కాని చాలవరకు పురాణములను, కావ్యములను మాత్రమే మనకవులు తీసికొనిరి. నాటకములను మాత్రము, ఎందుకో గాని, స్పృశింపనైన లేదు. అట్లు ప్రయత్నించినవారుగూడ, శాకుంతలమువంటి ప్రసిద్ధనాటకమును, కావ్యముగనే తెలిగించిరి.

సంస్కృతనాటకములను నాటకరూపముననే తర్జుమా చేయుపద్ధతి ఈ యేబదిసంవత్సరములనుండి మాత్రమే అలవాటులో వచ్చినది.

పైగ్రంథము విపులమైన ఉపోద్ఘాతము కలిగియున్నది. భాసకవినిగుఱించి, అతనినాటక కర్తృత్వమునుగుఱించి, దేశకాలములనుగుఱించి, కొంత చెప్పబడియున్నది. ఆ తరువాత నాటకవస్తువు, మూలకథ, అందు చేయబడిన మార్పులు, కథావిమర్శము, చర్చింపబడినవి. కథావిమర్శము, పాత్రలచిత్రణము—సొగసైనపద్ధతిలో, నిశితమైనదృష్టితో అనువాదకులు వ్రాసియున్నారు.

అనువాదము చక్కని, సులభమైన, సరళమైన (గ్రాంథిక) భాషలో జరిగినది.

ఈ పుస్తకమందు ఒకటి రెండు సవరణలు చేయవలసియున్నది:

1. ద్వితీయాంకమున (పుట 22), దాది వాసవదత్తతో నిట్లు పలుకుచున్నది:

"......వయస్సును, రూపమును జూచి మహారాజులంగారే స్వయముగా నాతనికిఁ దన కౌమారిత నొసగినారు."

అప్పటికి మగధరాజు దర్శకుడు. పద్మావతి అతని సోదరి గాని పుత్రిక కాదు.

2. ఉపోద్ఘాతములో, చతుర్థాంక విమర్శమందు (పుట 37) ఈ క్రింది వాక్యము లున్నవి:

"నాయికానాయకు లొక్కచోటనే యుండి, విప్రలంభశృంగారము ననుభవించిన యిట్టి కరుణరసఘట్టము సంస్కృతనాటకప్రపంచమునందే మనకుఁ గానరాదు."

ఇది వాసవదత్తా వత్సరాజుల సమావేశమును గుఱించి వ్రాయబడినది.

పై దృశ్యముకంటె మనోహరమును, కరుణరసపూరితము, హృదయమును కలచివేయునట్టిది మఱొక్కటి, సాహిత్య (సంస్కృత) ప్రపంచమున నున్నది. అది మహాకవి భవభూతి రచించిన ఉత్తరరామచరితములోని తృతీయాంకము—జానకీరాఘవు గోదావరీతీరదృశ్యములను మరల దర్శించునప్పటి ఘట్టము.

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారి యీపుస్తకము ముచ్చటగ, తప్పులు లేకుండ, ముద్రింపఁబడినది. నేటి తెలుగు పుస్తకాలలో ఇట్టిది జరుగుట గొప్పవిశేషము.

కె. సత్యనారాయణస్వామి.

ANNAMARYODAHARANAMU: by *T. Kothandaramaiah, Lecturer in Telugu, Sir Theagaraya College, Madras-21.* (pp. 23, Price Annas Eight)

అన్నమార్యోదాహరణము— గ్రంథకర్త : తిమ్మావజ్ఝల కోదండరామయ్య, ప్రధానాంధ్రోపన్యాసకుఁడు సర్ త్యాగరాయకళాశాల, మదరాసు-21. పుటలు 23 వెల రు. 0-8-0.

ఈ యుదాహరణము సుప్రసిద్ధుఁడైన తాళ్లపాక అన్నమార్యుని స్తుతిపరముగ చెప్పబడినది. అయిదుసంవత్సరములకు పూర్వము జరిగిన అన్నమార్యోత్సవ సందర్భమున రచింపబడినది. అట్టిసమయమున దీనిని రచించుట మిగుల యుక్తము, ప్రశంసనీయము—అయినకార్యము.

గ్రంథకర్తగారు అన్నట్లు 'ఉదాహరణము ఒక సాహిత్యప్రక్రియావిశేషము.' ఇదివఱకు తెలుగులో కొన్ని ఉదాహరణలున్నవి. కాని 'ఉదాహరణలు తెలుగున నొక ప్రత్యేకశాఖగ వర్ధిల్లిన'వనుట సాహసమనుకొందును.

ఈ పుస్తకములోని పీఠికయందు అన్నమాచార్యుని జీవితవిశేషములు, అతనిరచనల పరిచయమును, నివ్వబడినవి.

రచన చక్కని శైలిలో నడచినది. ముఖ్యముగా మొదటి కొన్నిపద్యములు మంచిపాకమునఁ బడినవి.

కె. సత్యనారాయణస్వామి.

TL T45,2111m;N51 N55.5.28
98601

Edited and Published by M. K. Shanmugam, M.A., L.T., Sir Theagaraya College, Madras-21, and Printed by G. Bhavanarayana at the Weldun Press, 146, T. H. Road, Madras-21.

1/56

தமிழ்நாடு ஆவணக்காப்பக நூலகம்,
எழும்பூர், சென்னை-600 008.

தவணைத்தாள்.

சே. எண் : ப. எண் :

வழங்கிய நாள். (1)	திரும்பிய நாள். (2)	வழங்கிய நாள். (1)	திரும்பிய நாள். (2)

S.F. 259A-6—1,00,000—30-1-84.